# స్ఫూర్తి

- ఎం.వెంకటేశ్వరరావు



ఇంట్లో నిశ్శబ్దంలో ఆలోచిస్తున్న నన్ను కాలింగ్ బెల్ డిస్టర్బ్ చేసేసరికి లేచి వెళ్ళి తలుపుతీసి, వచ్చిన వ్యక్తిని చూసి ఆశ్చర్యపొయ్యాను. ఎదురుగా మా ఊరి హైస్కూలు హెడ్మాస్టరు రామ్మూర్తిగార్ని చూసి నవ్వుతూ.

"నమస్కారం మాస్టారూ! రండి!" అని ఆహ్వానించాను.

"ఏవోయ్! ప్రద్యుమ్నా! ఎలా ఉన్నావు?" అని ఆయనకే సొంతమైన గంభీరమైన గొంతుతో అడుగుతూనే లోపలికొచ్చారు.

"మీ ఆశీస్సులవల్ల బాగున్నాను సార్! రండి! కూచోండి" సోఫాలో కూచుని ఇల్లంతా పరికించి చూస్తూ...

"సినీ గేయ రచయితగా బాగా బిజీగా ఉన్నట్టున్నావు. ఆమధ్య టి.వి.లో నీ ఇంటర్వ్యూ కూడా చూశాను. చాలా సంతోషం" అన్నారు మాస్టారు నవ్వుతూ.

"ఏం తీసుకుంటారు మాస్టారూ! కాఫీ, కూల్‌డ్రింక్స్."

"ఏమీ వద్దు... మన హైస్కూల్లో తెలుగు పండిట్ శాస్త్రిగారు తెల్సు కదా!"

"భాస్కర శాస్త్రిగారే కదా! రిటైరయ్యారా?"

"నాకంటే నాల్గునెలల ముందే రిటైరయ్యారాయన. ఆయన చిన్న కూతురి పెళ్ళివ్వాళ మధురానగర్‌లో. ఎలాగూ హైదరాబాదు వస్తున్నాగదా అని, నిన్న మీ నాన్నగారిని కల్సి నీ అడ్రస్, ఫోన్ నంబరు తీసుకుని వచ్చాను. పెళ్ళి భోజనంతో భుక్తాయాసంగా ఉంది, కాసిని మంచినీళ్ళిస్తే చాలు."

* * *

రామ్మూర్తిగారు ఉత్తమ ఉపాధ్యాయుడిగా పలుమార్లు ప్రభుత్వ అవార్డులు అందుకోవడంతోనే ఆగక, రాష్ట్రపతి అవార్డుకూడా అందుకున్నారు. మూర్తీభవించిన నిరాడంబరత, నిస్వార్థం, తనకి తెల్సింది పదిమందికీ చెప్పాలనే నిరంతర తపన ఉన్న వ్యక్తి.

తప్పుచేసిన వాళ్ళని, నొప్పించకుండా ఆయన ఒప్పించే విధానం ఇప్పటికీ నన్నాశ్చర్యపరుస్తుంది.

నేను ఏడవ తరగతి చదువుతున్న రోజుల్లో... కొత్తగా వచ్చిన హిందీ మాస్టరు పాఠం చెప్పి, ప్రశ్నలడుగుతుంటే, మొదటి బెంచీలో కూచున్న నేను వెంటనే జవాబులు చెప్తుంటే... మెచ్చుకున్నారాయన. క్లాసయిపోయింది. మాస్టరు బోర్డుమీద రాసిన గ్రామరు నేను నోట్‌బుక్‌లో కాపీ చేస్తుంటే, పెన్ను సరిగా రాయక విదిలించాను. అప్పుడే క్లాసొదిలి వెళ్తున్న హిందీ మాస్టారి తెల్ల ప్యాంటు, షర్టు వెనక భాగంపై ఇంకు పడ్డది. నా పక్కన కూచున్న పిల్లలు చూసి, "హే..."అని నవ్వుతూ అరిచేసరికి, వెళ్తున్న మాస్టారు వెనక్కి తిరిగొచ్చి "ఏమైందని" అడిగారు.

"ప్రద్యుమ్న మీమీద ఇంకు చిమ్మాడు సార్!"అని నా పక్కనున్న రవి చెప్పేసరికి, చూసుకున్న మాస్టారు... నా చెవి పట్టుకు లేపి ఎడా, పెడా చెంపలు వాయిస్తూ...

తొమ్మిదో తరగతిలో మాకు ఇంగ్లీషు చెప్పేవారు రామ్మూర్తిగారు. క్రమంగా ఆయనతో చనువు పెరిగింది. నాకు కవితలు రాయాలనే కుతూహలం ఉండేది. నేను రాసిన తొలి కవిత "మాబడి"ని చూసి, నాలో ఉన్న ఉత్సాహం గమనించి, తప్పులు సరిదిద్ది, ప్రోత్సహించిన మొదటి వ్యక్తి రామ్మూర్తిగారే.

"నువ్వేదో బుద్ధిమంతుడివనుకున్నాను. ఇవాళ్ళ ఇంకు చిమ్మావంటే... రేపు యాసిడ్ కూడా చిమ్ముతావు. సాయంత్రం మీ పేరెంట్స్‌ని పిల్చుకురా!... నెక్స్ట పీరియడంతా ఎండలో నిలబడు"అని నా చెయ్యి పుచ్చుకుని బయటికి లాక్కొచ్చి ఎండలో నిలబెట్టాడాయన.

మండే ఎండలో నిలబడ్డ నన్ను పిల్లలంతా వింతగా చూస్తుంటే... నాకు అవమానంగా అన్పించింది. కాస్సేపటికి కళ్ళు బైర్లుకమ్ముతున్నట్టన్పిస్తుంటే కింద కూచున్నాను.

అంతలో ప్యూనొచ్చి 'హెడ్మాస్టరు రమ్మంటున్నారు" అని తీసుకెళ్ళాడు. ఆయనింకెంత కఠినమైన శిక్షేస్తాడోనని భయంగా నిలబడ్డ నావైపు చూసి, "మంచినీళ్ళు తాగిరా!" అన్నారు.

మళ్ళీ వచ్చేసరికి, రూమ్‌లో హెడ్మాస్టరు తప్ప మరెవరూ లేరు. నన్ను కూచోబెట్టి.

"హిందీ మాస్టారి మీద ఇంకు చల్లావా?"

"నేను కావాలని చెయ్యలేదు...సార్... పెన్ను రాయకపోతే విదిలించేసరికి... అదెళ్ళి..." అన్నాను భయంగా.

"చూడు! తెల్సి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పే. తెలియక జరిగిందని తప్పించుకునేకంటే, తెల్సుకుని సరిదిద్దుకోవటం నేర్చుకో"అని సున్నితంగా మందలించిన సంఘటన కళ్ళముందు కదలాడింది.

తొమ్మిదో తరగతిలో మాకు ఇంగ్లీషు చెప్పేవారు రామ్మూర్తిగారు. క్రమంగా ఆయనతో చనువు పెరిగింది. నాకు కవితలు రాయాలనే కుతూహలం ఉండేది. నేను రాసిన తొలి కవిత "మాబడి"ని చూసి, నాలో ఉన్న ఉత్సాహం గమనించి, తప్పులు సరిదిద్ది, ప్రోత్సహించిన మొదటి వ్యక్తి రామ్మూర్తిగారే.

క్రమంగా నాలో పెరుగుతున్న కవితా తపనకి...అండగా నిలిచి ఎంకరేజ్ చేసేవారు.

నేను కాలేజీ స్థాయికి చేరుకునేసరికి రేడియో, అడపాదడపా పత్రికల్లో నా కవితలు రాసాగాయి. ఇంజనీరింగ్‌కోసం వైజాగ్ వెళ్ళినా నాలో కవితావేశం మాత్రం చల్లారలేదు. సెలవులకి ఇంటికెళ్ళినపుడు నా కవితా ప్రపంచాన్నంతా... మాస్టారి ముందు పరిచేవాణ్ణి. ప్రతి అంశాన్నీ ఎలా పరిశీలించాలో, సూక్ష్మదృష్టితో విషయశోధన ఎలా చెయ్యాలో, రచయిత సమాజంలో జరిగే మంచిచెడులను ఎలాంటి దృష్టితో చూడాలో... చెప్పటమేగాక... నా రచనలకు తోడ్పడే మంచి మంచి పుస్తకాలు చదవనిచ్చేవారు.

మాస్టారి సాంగత్యంలో నాలోని రచయిత కొత్త కోణాలని వెతకటం మొదలెట్టాడు. సభ్యత, సంస్కారం, మానవతాదృష్టి, విలువల్ని గౌరవించటం... ఒకటేమిటి ఆయనతో కూచుంటే... గంటలు, రోజులుగా దొర్లిపోయేవి.

ఇంజనీరింగ్ ఫైనలియర్లో ఉండగా నాకు మొదటిసారి టి.వి,



ఇంటి వైద్యం
★ పిప్పళి, శొంఠి, అజమోద, కరక్కాయలను సమంగా తీసుకుని అందులో కొద్దిగా సైంధవ లవణం కలిపి ఆ పొడిని 3గ్రాములు ఉదయం- సాయంత్రం ధనియాల కషాయంతో లేదా శొంఠి కషాయంతో గాని సేవిస్తే కడుపునొప్పి అజీర్ణం కడుపుబ్బరం తగ్గుతుంది.

సీరియల్‌కి పాటరాసే అవకాశం వచ్చింది. పాట రాయటం ఇష్టంగాబట్టి... కష్టపడి పాట రాసినా... అనుకోని విధంగా ఆ అవకాశం మరొకర్ని వరించింది. చాలా డిజప్పాయింటయ్యాను.

మాస్టార్ని కలిసి విషయం చెప్పాను. అంతా విని, ''ఇవ్వాళ అవకాశం చెయ్యి జారిపోయిందని ఆలోచించకు, రేపు నీకోసం ఇంతకంటే మంచి అవకాశం ఎదురుచూస్తోందని భావించు. ఒక తలుపుతెరిస్తే మనకి కావల్సింది లభించకపోతే, ఆ తలుపుమూసి మరోచోట మరో తలుపు తీసి శోధించి, సాధించాలి. నిరుత్సాహం నీలోని ప్రతిభని నిర్వీర్యం చేస్తుంది. ఉత్సాహం ఉరకలేస్తేనే, అనుకున్నది సాధించగల్గుతావు'' అంటూ వెన్నుతట్టారు.

ఇంజనీరింగ్ పూర్తయ్యాక నాకు హైదరాబాద్‌లో మంచి ఉద్యోగం దొరికింది. ఓ ఫంక్షన్లో అనుకోకుండా ఓ సినీ సంగీత దర్శకుడితో పరిచయం ఏర్పడటం... ఆయనకి నా కవితానుభవాన్ని వివరించడం జరిగింది.

''సమయం వచ్చినప్పుడు పిలుస్తాను'' అన్నాడాయన.

సరిగ్గా వచ్చినపుడు పిలుస్తాను'' అన్నాడాయన.

సరిగ్గా ఆర్నెల్ల తర్వాత, ఆ సంగీత దర్శకుడి ద్వారా నాకు సినిమాలో పాట రాసే అవకాశం వచ్చింది. నన్ను నేను నిరూపించుకునే అవకాశాన్ని, సందర్భాన్నీ సద్వినియోగం చేసుకోవడంలో కృతకృత్యుడనయ్యాను.

ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకునే అవసరం ఏర్పడలేదు. గీత రచయితగా బిజీ అవడంతో...ప్రవృత్తే వృత్తిగా మారిపోయింది. జాబుకి రిజైన్ చేశాను. కొందరు మిత్రులతో కలిసి ఇంజనీరింగ్ సిండికేట్ ప్రారంభించాం. పేరుకి అందులో పార్ట్నర్నే గానీ... నా సమయాన్నంతా...పాటల రచనకే కేటాయిస్తున్నాను.

రామ్మూర్తి మాస్టారితో ఫోన్ కంటాక్ట్‌లో ఉన్నా, గత రెండేళ్ళుగా ఆయన అమెరికాలో ఉంటున్న కూతురు దగ్గరుండటంవలన కలుసుకునే అవకాశం దొరకలేదు. ఇదుగో ఇన్నాళ్ళకి ఇవ్వాళ మళ్ళీ...నేను ఫ్లాష్ నించి బయటికొచ్చేసరికి... నా శ్రీమతి కాఫీ తెచ్చింది. ఆమెని పరిచయం చేసి, సంవత్సరం వయసున్న నా కొడుకుని రామ్మూర్తిగారికిచ్చాను. ఇల్లంతా చూపించాను. నా ప్రతిభకి గుర్తింపుగా అందుకున్న షీల్డులని చూసి ఆనందించి, అభినందించారు.

''సరే! ప్రద్యుమ్నా! చాలా సంతోషంగా వుంది. ఇహ నేను బయల్దేర్తాను. మరో స్నేహితుణ్ణి కలవాలి.''

''ఎక్కడో చెప్పండి. నేను కార్లో డ్రాప్ చేస్తాను.''

''ఇంకా మా కొలీగ్స్ మరో ఇద్దరు వస్తామన్నారు. వాళ్ళని కలుపుకుని వెళ్ళాలి. నే వెళ్తాన్లే''అని మాస్టారు బయల్దేరుతుంటే... నేనూ లేచి గేటువరకూ వచ్చాను.

పక్కింటి గేటుదగ్గర ఓ వ్యక్తి నిలబడి,... ఓనరు మూర్తిగారిని ఏదో అడుగుతుంటే అటువైపు చూశాను.

''సార్! ఈ వీధిలో ఎవరో సాంబయ్య అని ఉన్నాట్ట. నాకు తెలిసి ఆ పేరున్న వాళ్ళెవరూ లేరు. ఈ స్లిప్పు చూడండి. ఇందులో ఉన్న అడ్రస్‌లో ఈ స్ట్రీట్ పేరే ఉంది...'' అని మూర్తిగారు స్లిప్పు నాకందించారు.

నేను ఆ అడ్రస్ చూసి...


''సాంబయ్య అంటే... మున్సిపాలిటీలో పన్జేస్తాడుగదా! నల్లగా, పొట్టిగా ఉంటాడు. అతనేనా?'' అన్నాను.

''అవునయ్యా! ఆడు నాకు బామ్మర్ది. ఊళ్ళో ఆళ్ళ నాయన సావుబతుకుల్లో ఉన్నాడండి. రెండ్రోజులబట్టి ఫోన్లోకూడా దొరకట్లేదండి. అందుకే తీసుకెళ్దామనొచ్చాను సారూ!''అన్నాడా వ్యక్తి సాంబయ్య నాకు తెల్సేమోనన్న ఆశతో.

''నేను రోడ్డుమీదికొచ్చి, నా ఇంటికి నాల్గిళ్ళవతలున్న ఇల్లు చూపించి, ఆ ఇంటివెనక పోర్షనులో ఉంటున్నాడు. వెళ్ళి కనుక్కో''అన్చెప్పాను.

''దండాలు బాబూ! రెండుగంటల్నుంచి ఈ బజార్లోనే ఎతుకుతున్నా... ఎవుర్నడిగినా... సెప్పనే లేదు...''అని రెండుచేతులూ జోడించి వేగంగా కదిలాడా వ్యక్తి.

నావైపు ఆశ్చర్యంగా చూస్తున్న మాస్టారితో...'' ఆర్నెల్లక్రితం నేనో రోజు... బయటికెళ్తుంటే... ఓ వ్యక్తి వచ్చి...



సరిగ్గా ఆర్నెల్ల తర్వాత, ఆ సంగీత దర్శకుడి ద్వారా నాకు సినిమాలో పాట రాసే అవకాశం వచ్చింది. నన్ను నేను నిరూపించుకునే అవకాశాన్ని, సందర్భాన్నీ సద్వినియోగం చేసుకోవడంలో కృతకృత్యుడనయ్యాను.

''సారూ! నాపేరు సాంబయ్యండి... ఇది నా భార్య ఎంకటలచ్చిమి. ఈళ్ళిద్దరూ మా పిల్లలు బాబూ''అన్నాడు దీనంగా చేతులు జోడించి.

''ఏంకావాలి?'' అన్నాను.

''బాబూ! మున్సిపాలిటీలో నేను స్వీపరుద్యోగం చేస్తానండి. సెయ్యని తప్పు నామీదేసి నన్ను సస్పెండు జేసిన్రు...''

''ఏంటన్నట్టు'' చూశాను.

నా ముఖ కవళికల్ని గ్రహించి...

''అయ్యా! మాపైనుండే ఇన్సుపెక్టరే... సీపుళ్ళు, పినాయిలూ...అమ్ముకుంటా... ఆ తప్పు నాతో మరో ఇద్దరిమీదికి నెట్టి... మమ్మల్ని సస్పెండు జేసిండు బాబూ!... మా సంఘంతో జెప్పినం. న్యాయం... జరగాల్నంటే... టైం బడుద్దంటన్నరు. మా దరిద్రం... మొన్నరేత్రి మేం ఉంటున్న కాలనీకి నిప్పంటుకుని మా ఇళ్ళన్నీ కాలిపోయినయి. ఇదుగోండి బాబూ! మా ఆడదానికి సేతులూ, మొకమూ ఎట్టా కాలిందో...అని చూపించాడు. బక్కచిక్కిన పిల్లలు... నావైపు బెదురుచూపులు చూస్తున్నారు.

అతను చెప్పింది నిజమో! అబద్ధమో గానీ...కష్టాల్లో ఉన్నారని మాత్రం అన్పించి... ఐదొందలు తీసివ్వబోతుంటే...

''వద్దు సారూ! ఇపుడు మాకు, పిల్లలకి తల దాసుకోడానికి ఇల్లు లేదు బాబూ! మీలాంటి మారాజులింటెనక... ఏదైనా చిన్న పోర్షన్ల ఉణ్ణిస్తే, నేనూ మా ఆడది పన్జేసుకుని బతుకతమయ్యా!'' అన్నాడు ఏడుపు నిండిన గొంతులో.

''మా ఇంటెనక... పనివాళ్ళుంటే... గదేమీ లేదు'' అన్నాను ఐదొందలు మళ్ళీ ఇవ్వబోతూ...''

''పోన్లెండి సారూ!... డబ్బొద్దు'' అనెళ్ళబోతుంటే...

నాకు సడన్‌గా... మా ఇంటికి నాల్గిళ్ళవతలున్న చంద్రశేఖరంగారు వారం క్రితం కల్సి చెప్పిన మాటలు జ్ఞప్తికొచ్చి... వెళ్ళబోతున్న వాళ్ళని ఆగమన్నాను.

''పనివాళ్ళెక్కడా దొరకటం లేదండీ! పిల్లలిద్దరూ విదేశాల్లో ఉన్నారు. మాకు వయసైపోయింది. పదేళ్ళుగా పెంచుకున్న కుక్క మొన్న సడన్‌గా చనిపోయింది. లంకంత ఇంట్లో ముసలాళ్ళిద్దరమే ఉంటున్నాం. ఇంటి పనీ, తోట పనీ చెయ్యడానికి నమ్మకమున్న వాళ్ళెవరైనా ఉంటే చెప్పండి. మా ఇంటి వెనక రెండు గదులున్న చిన్న గెస్ట్‌హౌస్ లాంటిదుంది. వాళ్ళు అందులో ఉండొచ్చు'' అన్చెప్పిన చంద్రశేఖరంగారి మాటల్ని పట్టుకుని, సాంబయ్యని వాళ్ళింటికి తీసుకెళ్ళాను.

''ఎవరో ఏంటో తెలీకుండా...'' అంటూ సాంబయ్య ఆకారం చూసి, సంశయంగా అంటుంటే...

''మనిషిని సాటిమనిషి నమ్మాలండీ... జంతువుల్ని నమ్మినంతగా కూడా మనిషిని మనిషే, నమ్మలేకపోతున్నాం. వీళ్ళవల్ల ఏదైనా సమస్యొస్తే... నేను గ్యారంటీ...మీకు నమ్మకం ఉంటేనే...

నామాట మీద నమ్మకంతో చంద్రశేఖరంగారు... సాంబయ్య కుటుంబానికి ఆశ్రయం ఇచ్చారు.

సాంబయ్య భార్య ఇంటి పనిచేస్తుంటే, అతను తోటపని చేస్తూ, వాళ్ళకి కావల్సిన పన్లుచేసి పెడ్తున్నారు.

మొన్నీమధ్యే...సాంబయ్యని మళ్ళీ ఉద్యోగంలోకి తీసుకున్నారు. కాలిపోయిన ఇళ్ళు మళ్ళీ పునర్నిర్మించుకున్నారు. అయినా సాంబయ్య కుటుంబం... చంద్రశేఖరంగార్ని వదిలి వెళ్ళలేక... ఆ వృద్ధ దంపతులకి అండగా, ఆసరాగా ఉంటున్నారు'' అన్నాను. మాస్టారు నా భుజం మీద చెయ్యేసి.

''చాల ప్రౌడ్‌గా ఉందయ్యా! పాటల రచయితలైన నిన్ను అందరూ గుర్తుబట్టటం, గుర్తుంచుకోవడంలో ఆశ్చర్యంలేదు. కానీ ఏ ఎక్స్‌పోజరూ లేని సాంబయ్యలాంటి వాళ్ళని నువ్వు నీ...బిజీ జీవితంలో గుర్తుంచుకోవడం, ఆపదలో ఆదుకోవడం వండర్''అన్నారు ఆశ్చర్యంగా.

''ఇందులో నా గొప్పతనం ఏమీలేదు మాస్టారూ! మీలాంటి పెద్దల సాంగత్యంవల్ల నేర్చుకున్న స్పందన, సున్నితత్వం. చిన్నతనంలో తెలియక నేను చేసిన తప్పుకి మీరూ... నన్ను శిక్షిస్తే... మనమధ్య ఈ అనుబంధం ఏర్పడేదేనా చెప్పండి. తప్పుచేసిన వాళ్ళని సరిచేసి, సరిదిద్ది, సరైన మార్గంలో పెడితే ఏ మార్పు వస్తుందని ఆరోజు ఆశించారో... అదే నాలో వృద్ధయింది. మనిషిని సాటిమనిషి నమ్మాలి. చెయ్యందించగల్గిన వాడు స్పందిస్తే... కష్టాల్లో ఉన్నవాడికి ఊరట కల్గుతుంది. సహాయం పొందిన కొంతమందిలోనైనా... తనకంటే ఎక్కువ కష్టాల్లో ఉన్నవాళ్ళకి కనీసం ఒక్కడికైనా చెయ్యందించాలన్న ఆలోచన అంకురాలేస్తుంది. నిత్యం జ్వలిస్తున్న మారణహోమాల్లో మసైపోతున్న మానవత్వపు విలువలు... చిగుళ్ళేస్తాయేమోనన్న చిన్న ప్రయత్నం'' అన్నాను.

ప్రద్యుమ్నా! నీ పాటల్లోనే కాదు... నీ చేతల్లోనూ నీలో ఎదుగుతున్న వ్యక్తిత్వం కన్పిస్తోంది. ఎంతోమంది నీ ద్వారా 'స్ఫూర్తి'పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆల్ ద బెస్ట్ అంటూ మాస్టారు వెళ్ళిపోతుంటే చూస్తూ నిలబడ్డాను.

★

రచయిత చిరునామా:
**ఎం.వెంకటేశ్వరరావు,**
'రామ్‌చరణ్'
3-19/304, సాయిశ్రీనివాస అపార్ట్‌మెంట్స్,
ఎం.ఇ.ఎస్. కాలనీ, అల్వాల్,
సికింద్రాబాద్- 500 015.



★ చింతపండు, బెల్లము (గుడము) కలిపి తయారుచేసుకున్న పానకం తృష్ణను తగ్గిస్తుంది.